# గిన్నిస్ బుక్ లో జిల్లా విద్యార్థిని ప్రైసీకి చోటు

నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):నల్లగొండ జిల్లా కేంద్రంలో సెయింట్ ఆల్ఫాన్స్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ముషంపల్లికి చెందిన ఆది మల్ల ప్రైసీ కి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది.2024 డిసెంబర్ 1న మిస్టర్ అగస్టీన్ కు చెందిన హలేలు మ్యూజిక్ పాఠశాల ఆధ్వర్యంలో ఆన్లైన్ వేదికగా దేశవ్యాప్తంగా 1046 మంది విద్యార్థులతో గంట వ్యవధిలో కీబోర్డ్ వాయించి వీడియోను గిన్నిస్ బుక్ సంస్థకు అందజేసినందుకుగాను ఈ గౌరవం వరించింది.ఇందుకుగాను సోమవారం హైదరాబాదులో గిన్నిస్ బుక్ సంస్థ ప్రతినిధులు ఆనంద్ రాజేంద్రన్, ఆగస్టీన్ లు, తమ కూతురు ప్రైసీకి సర్టిఫికెట్ మరియు మెడల్ అందజేసినట్లు తల్లిదండ్రుల వెంకటేశం,సంధ్య, చెల్లి జెస్సికా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 17 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




## సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి
- విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- అసాంఘిక కార్యకలాపాలు,బహిరంగంగా మద్యం సేవించడంపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పిర్యాదులను అంతర్జాలంలో నమోదు చేయాలి,రశీదు ఇచ్చి సత్వరం స్పందించాలి



## సన్న బియ్యం పథకం పట్ల పేద ప్రజలందరూ

# సంతోషం వ్యక్తం

-అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సన్న బియ్యంతో భోజనం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలతో పౌష్టికాహారాన్ని అందజేత

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

- తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో జాతీయ ఆహార భద్రత చట్టం

-2013 అమలు తీరును వివిధ సంస్థలలో పరిశీలన

## చిన్నారులు, సిబ్బంది సమక్షంలో బర్త్ డే వేడుకలు జరుపుకున్న సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్




## పేద దళిత విద్యార్థుల కడుపు కొడుతున్న అవినీతి అధికారులు

రికార్డుల్లో ఉండేది 51 మంది విద్యార్థులు...
హాస్టల్లో మాత్రం 25 మంది
విద్యార్థుల ఆలనా పాలన చూడవలసిన వార్డెన్ సైతం ఉండని వైనం
రికార్డులు లేవని తప్పించుకునే ప్రయత్నం చేసిన అధికారి
తనిఖీల్లో విస్తు పోయే నిజాలు
బాలికల హాస్టల్ లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు
వివరాలు వెల్లడించిన ఏసీబీ డిఎస్పి ఎం జగదీష్ చందర




## 5 వ రాష్ట్రస్థాయి చిత్రలేఖనంలో బంగారు పతకాలు సాధించిన చిన్నారులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి ):** పాండిచ్చేరి ఆర్ట్ అకాడమీ ఇటీవల పాండిచ్చేరి వారు నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం చెందిన విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు వివిధ విభాగాలలో బెస్ట్ అవార్డులు పతకాలు సాధించారు. కే లిఖిత (9వ తరగతి) వేసిన మతసామరస్యం చిత్రానికి బెస్ట్ అవార్డు, మెమొంటో ప్రశంసా పత్రం లభించాయని చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా సిహెచ్ శృతి కీర్తన (10వ తరగతి) విద్యార్థిని వేసిన ఓల్డ్ మ్యాన్ చిత్రానికి, కె తేజస్వి (4 వ తరగతి) వేసిన జాతీయ సమైక్యత చిత్రానికి బంగారు పత కాలు 20 మంది బాల,బాలికలకు



## సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### - సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలి



**కోదాడ టౌన్, ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి):** సమాచార హక్కు చట్టం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు వికాస సమితి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి ఏసు పాదం తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యారమాద కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి పౌరుడు చేతిలో సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిదని సామాన్యుడికి అధికారుల కు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి శివ, ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్, కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మజాహర్, సభ్యులు చందోలు జగదీష్, శ్రీరంగం లక్ష్మణ్, ఎండి ముబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్రీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక




**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)** మంగళవారం రోజున ఆత్మకూరు కెమిస్ట్రీ అసోసియేషన్ మండల కమిటీని నూతనంగా ఎన్నుకోబడినది. దీనిలో భాగంగా అధ్యక్షులు తడక హరినాధం ప్రధాన కార్యదర్శి శ్రీరాముల హారతి కోశాధికారి మహేష్ ఎలగందుల కమిటీ సభ్యులు బి ఎల్ నారాయణ వంగ శ్రీనివాస్ కోరే శ్రీశైలం పోచం లక్ష్మణ్ బెస్ట్ కేర్ మెడికల్ హాల్ దత్త గురు ఏజెన్సీ చందన మెడికల్ పల్లెర్ల శ్రీ మెడికేర్ పద్మావతి మెడికల్ ఎం. నరేందర్ బాలాజీ మెడికల్ కూరెళ్ళ వారు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుని జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**తుంగతుర్తి, ఏప్రిల్ 15,(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు గౌడ్ చర్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ శాలువాతో సత్కరించి వారు శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ అనుబంధ సంఘమైన కార్మిక విభాగం అభివృద్ధికి చేస్తున్న వివిధ కార్యక్రమాలను చూసి అభినందించారు. అదేవిధంగా పార్టీలో నాయకునిగా ఎదుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# దళిత రత్న, యువరత్న అవార్డులు అందుకున్న పోలేపల్లి నాగమణి,లక్ష్మి నారాయణలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):** అంబేద్కర్ ఆశయ సాధన కోసం పలు సామాజిక అంశాలపై పోరాటం చేసిన మిర్యాలగూడ గాంధీ నగర్ కు చెందిన పోలేపల్లి లక్ష్మీనారాయణ, నాగమణిలకు హైదరాబాదులోని రవీంద్ర భారతి లో నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలలో దళితరత్న యువరత్న అవార్డులు దక్కాయి. చి రుద్యోగులుగా పనిచేస్తున్న వారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం. ముఖ్యంగా క్యాన్సర్ రోగులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేయడం చేస్తుంటారు. సామాజిక రుగ్మతల పై అవగాహన సదస్సులు కొనసాగిస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు, చెరుకు రామచందర్, టి ఎమ్ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డే యాదన్న చేతుల మీదుగా నాగమణి దళిత రత్న అవార్డు, లక్ష్మీనారాయణ యువరత్న అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తమకు అవార్డులు ఇచ్చి గౌరవించిన జ్యూరీ కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో తమపై మరింత సామాజిక సేవ బాధ్యత పెరిగిందని అన్నారు.





## 5 వ రాష్ట్రస్థాయి చిత్రలేఖనంలో బంగారు పతకాలు సాధించిన చిన్నారులు

### - లిఖిత వేసిన మతసామరస్యం చిత్రానికి బెస్ట్ అవార్డు




**మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి ):** పాండిచ్చేరి ఆర్ట్ అకాడమీ ఇటీవల పాండిచ్చేరి వారు నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం చెందిన విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు వివిధ విభాగాలలో బెస్ట్ అవార్డులు పతకాలు సాధించారు. కే లిఖిత (9వ తరగతి) వేసిన మతసామరస్యం చిత్రానికి బెస్ట్ అవార్డు, మెమొంటో ప్రశంసా పత్రం లభించాయని చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్ కుమార్ తెలిపారు.




అదేవిధంగా సిహెచ్ శృతి కీర్తన (10వ తరగతి) విద్యార్థిని వేసిన ఓల్డ్ మ్యాన్ చిత్రానికి, కె తేజస్వి (4 వ తరగతి) వేసిన జాతీయ సమైక్యత చిత్రానికి బంగారు పత కాలు 20 మంది బాల,బాలికలకు ప్రశంస పత్రాలు లభించినట్లు చిత్రకారు విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు, బంగారుపతకాలు సాధించిన విద్యార్థినిలను అభినందించి, సీట్లు తినిపించారు.

# శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థను అడ్డుకుంటాం.!

### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

**హాలియా,ఏప్రిల్15(ప్రజా జ్యోతి)** హాలియా పట్టణంలో ప్రారంభించబోతున్న ఖమ్మం శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థకు అనుమతులు లభించకుండా అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ హెచ్చరించారు. సోమవారం హాలియా పట్టణంలోని సుందరయ్య భవన్ లో భారత విద్యార్థి ఫెడరేషన్ డివిజన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ శ్రీ చైతన్య ముసుగులో హాలియా పట్టణంలో ప్రారంభించబోతున్న ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాలకు అనుమతిని తిరస్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని విజ్ఞప్తి చేశారు. ఒలంపియాడ్,టెక్నో,స్పార్క్ రకరకాల పేర్లతో విద్యాసంస్థలను ప్రారంభించి లక్షల రూపాయలు దండుకుంటున్న విద్యాసంస్థలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. రకరకాల హంగులతో మార్కెట్లోకి వస్తున్న విద్యాసంస్థలు చూసి తల్లిదండ్రులు మోస పోకుండా విద్యాసంస్థలను గుర్తించి జాగ్రత్త పడాలని సూచించారు.ఐఐటి, స్పార్క్ బ్యాచ్,ఐపీఎల్,గురు యాప్ పేర్లతో విద్యను వ్యాపారంగా మార్చిన విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని భారత విద్యార్థి ఫెడరేషన్




కమిటీ డిమాండ్ చేశారు. కార్పొరేట్ ముసుగులో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య ఖమ్మం విద్యాసంస్థలపై తక్షణమే ఏసీబీ దాడులు నిర్వహించాలని ఏసీబీ అధికారులను కోరారు.కార్పొరేట్ ముసుగులో పడి విద్యార్థులను చేర్పించి ఒత్తిడికి గురికావద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎస్ఎఫ్ఐ చేస్తున్న నిరంత పోరాటానికి మేధావులు ప్రజాసంఘ బాధ్యులు తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్,కోరి రమేష్, చందు,సాయి వర్షిత్,రాకేష్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతీపురంఆలయాలలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ,ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం అవంతి పురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీ సరస్వతి దేవి ఆలయాల ను మంగళ వారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆలయానికి విచ్చేయగా ఆలయ కమిటీ ధర్మకర్త డాక్టర్ టి. శరత్ బాబు అర్చకులు, సిబ్బంది పూర్ణ కుంభం తో స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం పట్టు వస్త్రాలతో సబ్ కలెక్టర్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, మండల విద్యాధికారిబాలునాయక్, ఆర్ఐ సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు టి.సత్యనారాయణ,ఈవో రామచంద్ర ప్రసాద్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్: దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దున్నా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణకై చేసిన 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం వర్గీకరణ అమలకు నిర్ణయం తీసుకుందన్నారు. 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన వెంటనే రాష్ట్ర అసెంబ్లీలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణ అమలు కార్యరూపం దాల్చేందుకు జస్టిస్ సెమీమ్ అక్తర్ తో ఏక సభ్య కమిషన్ వేసి, కమిషన్ కు రాష్ట్రమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని చైర్మన్ గా నియమించడంతో మంత్రి ఉత్తమ్ ప్రత్యేక చొరవ తీసుకొని కమిషన్ నివేదికను త్వరగా పూర్తి చేసుకొని అసెంబ్లీలో మార్చి 18న వర్గీకరణ బిల్లును ఆమోదించి, నెలరోజుల లోపే గవర్నర్ ఆమోదం పొంది వెంటనే ఆమోదించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కమిషన్ చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి మండలి సభ్యులకు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మహానుభావుడు, ప్రపంచ మేధావి, సమసమాజ స్థాపకుడు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజు అయిన ఏప్రిల్ 14న వర్గీకరణ అమలుకు తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం మని ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని, సామాజిక న్యాయంలో భాగమే ఎస్సీల ఎబిసి వర్గీకరణ అని, ఇది ఎవరికి వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని మాల సోదరులను కోరారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి: విజయ్ రావు

**నడిగూడెం, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:** ఎన్నికల సందర్భంగా దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పి హెచ్ పి ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కర్ల విజయ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం ు.మంగళవారం మండల కేంద్రంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నూకపంగు గురవయ్య అధ్యక్షతన నిర్వహించిన విహెచ్పిఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 19న జరిగే రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలోపు దివ్యాంగులకు పెంచిన పెన్షన్లు అమలుకు ప్రకటన చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ సమావేశానికి దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రావి స్నేహలత, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షు లు మిట్టగనుపుల మోష, విహెచ్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తూము



వెంకటేశ్వర్లు, పి హెచ్ పి ఎస్ నాయకులు షేక్ అనీష్,కొలపూడి ప్రతిమ, ఎమ్మార్పీఎస్ నాయకులు సంపతి లక్ష్మీనారాయణ, సంపతి వీరబాబు పాల్గొన్నారు.

# వేణుగోపాలపురంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ



**నడిగూడెం ,ఏప్రిల్15, ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజు రాష్ట్రాల్లో ఎస్సీల ఏబిసి వర్గీకరణ అమలు కావటం మాదిగలకు శుభదినం అని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంపతి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొలుగూరి సైదులు,ఎంఎస్పి మిట్టగనుపుల మోష, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రావి స్నేహలత,ఎమ్మార్పీఎస్ నాయకులు సంపతి వీరబాబు, సంపతి రామకృష్ణ , బొమ్మల సైదులు, మొలుగూరి నాగయ్య,సంపతి పిచ్చయ్య, గ్రామ పెద్దలు ఏకో నారాయణ ఇంకా,వేల్పుల సోమయ్య,పోటు ప్రసాద్ రావు,కొల్లు పాపారావు, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ఎఫ్, విహెచ్పిఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహణ

### - పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**ఆలేరు, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 5వ వార్డుల్లో సోమవారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎ. ఏజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జై బాపూ, జై బీమ్, జై సంవిధాన్ నినాదాలతో రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల హక్కులను పరిరక్షించడంలో రాజ్యాంగ ప్రమేయం ఎంత ముఖ్యమో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీలం పద్మ, కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, ఎండి జైనుద్దీన్, ఎం.ఎస్. విజయ్ కుమార్, ముదిగొండ శ్రీకాంత్, కందగట్ల నరేందర్, బీజాని భాస్కర్, మల్లయ్య, నీలం వెంకటస్వామి, ఎండి సలీం, వల్లెపు ఉప్పలయ్య, మల్లెల శ్రీకాంత్, జటసిద్దులు, ఆలేటి పాండు, కల్వకుంట్ల లోకేష్, జూకంటి




సంపత్, కాసుల భాస్కర్, ఎం. వెంకట్ రెడ్డి, మెరుగు శ్రీధర్, దూడల రాజశేఖర్, మోహన్ రెడ్డి, సుఖ రామస్వామి, అంగిడి ఆంజనేయులు, పర్స నరేష్, సంగి రంజిత్ సాగర్, బరిగే శ్రీనివాస్, గడ్డం విజయలక్ష్మి, చింతకింది రేణుక, ఎండి అనీఫ్, మహేష్, ఊత పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై దేశంలో చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

### - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి):** సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొని ఎస్సీ వర్గీకరణ పై దేశంలోనే మొట్టమొదటిసారి చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ అమలు కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి దళితుల శ్రేయస్సు పట్ల చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి స్వాగతిస్తున్నామని అందుకు కృతజ్ఞతలు కూడా తెలుపుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు సైతం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ పై మాటలకే పరిమితమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటినుండే ఎస్సీ వర్గీకరణ అమలుకు అనుకూలంగా ఉందని గుర్తు చేశారు. దళితుల్లో ఈ ఎస్సీ వర్గీకరణ వల్ల సామాజిక ఆర్థిక వ్యత్యాసాలు ఉండవని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఎస్సీ కులాలలోని అన్ని వర్గాలకు న్యాయబద్ధంగా ఎస్సీ రిజర్వేషన్లు అందుతాయని అన్నారు. అందుకోసమే సుప్రీంకోర్టు తీర్పు రాగానే జ్యూడిషియల్ కమిషన్ నియమించి ఆ కమిషన్ ఆధారంగా రిజర్వేషన్లలో ఎస్సీ వర్గీకరణ చేసినట్లు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి మాట తప్పక మడమ తిప్పనటువంటి కాంగ్రెస్ ప్రభు త్వం ఈరోజు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేసిందన్నారు. 59 ఉప కులాలుగా ఉన్న మాదిగలను మూడు గ్రూపులుగా విభజించి అమలు చేసిన కమిటీకి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మంత్రులు దామో దర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి రెడ్డి,పొన్నం ప్రభాకర్, సీతక్క యావత్ తెలంగాణ 59 ఉప కులాలు మద్దతు తెలియజేస్తున్నాయి అని అన్నారు. ఈ వర్గీకరణ కమిటీలో భాగమైన మా తుంగతుర్తి నియోజకవర్గం గౌర వ శాసనసభ్యులు మందుల సామెల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా సన్న బియ్యం, సన్న వడ్ల కుబోనస్, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్,సోషల్ మీడి యా కోఆర్డినేటర్ కొండరాజు, జై భీమ్,సంవిధాన్, జై బాపూ మండల కోఆరి ్డనేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో. మంగళపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతు నాగరాజు ను పరామర్శించిన మాలమహానాడు నాయకులు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడలోని యాద్గార్ పల్లి శివారు సూర్య తేజ రైస్ మిల్లులో గత రెండు రోజుల క్రితం రైస్ మిల్లుయజ మానులకు బాదలాపురానికి చెందిన రైతు శివనేనినాగరాజు జరిగిన ఘర్షణ సందర్భంగా దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగ రాజు ను మంగళవారం మాల మహానాడు నాయకులు పరామర్శిం చారు.జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్లగిరి కాంతయ్య, మహిళా అధ్యక్షురాలు గాజుల పున్న మ్మలు బాధితుడు నాగరాజుని సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాగరాజు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందజేయాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ధాన్యం అమ్మేందుకు పోయిన దళిత రైతుపై మిల్లు యాజమాన్యం దాడికి పాల్పడటం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షురాలు పెరుమళ్ళ ధనమ్మ,శివనేని సైదులు తదితరులున్నారు.

# రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం వేప చెట్టుకు వేలాడుతున్న గుర్తుతెలియని పురుషుడి మృతదేహం గుర్తించినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. రైల్వే స్టార్టింగ్ సిబ్బంది సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు 30-35 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో కనిపించింది.మూడు రోజుల క్రితమే చనిపోయినట్లుగా ప్రాథమికంగా పోలీసుల అంచనా వేస్తున్నారు. టవల్తో ఉరి వేసుకున్నట్లుగా కనిపించిన మృతదేహాన్ని చూసి పశువుల కాపరి స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించడంతో విషయం వెలుగు చూసింది. మృతదేహం సమీపంలో మృతిని చొక్కా లభించింది. అందులో ఈనెల 12న సికింద్రాబాద్ నుండి సెరామ్ (కర్ణాటక )కు వెళ్తున్నట్టు టికెట్ లభించిందని ఎసై తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే రూరల్ పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

# వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్సై రామ్మూర్తి



**మల్లేపల్లి,ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి):** మల్లేపల్లి పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా వ్యవహరించాలని మల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి అన్నారు. జ డ్చర్ల - కోదాడ జాతీయ రహదారి 167 గల యూనియన్ బ్యాంక్ ముందు పోలీస్ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ కోన్లను ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు ఇతర చిరు దుకాణాల వల్ల ట్రాఫిక్ స్తంభిస్తుందని షాపు యజమానులు వారి షాపుకు వచ్చే వినియోగదారుల వాహనాల బాధ్యత వహిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవింగ్ చేస్తున్న వారు సీటు బెల్టు ధరించాలన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ , మద్యం సేవించి వాహనాలు నడప రాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు, వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

# యాక్సిడెంట్‌లో మృతిచెందిన శ్రీధర్ చారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆదరణ:కాసుల భాస్కర్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**చారి కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న కాసుల భాస్కర్**



**ఆలేరు, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలంలోని 7వ వార్డు సిల్క్ నగర్‌కు చెందిన జి.శ్రీధర్ చారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసుల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేస్తూ మృతుడి కుటుంబానికి బియ్యం అందజేశారు. ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న గారి సేవా స్ఫూర్తితో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. ఎజాజ్ మార్గదర్శకత్వంలో పార్టీ నాయకుల అండతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో మెరుగు శ్రీధర్, గిరి ప్రసాద్, ఆలేటి పాండు, బరిగే శ్రీనివాస్, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేద దళిత విద్యార్థుల కడుపు కొడుతున్న అవినీతి అధికారులు

**రికార్డుల్లో ఉండేది 51 మంది విద్యార్థులు...**
**హాస్టల్లో మాత్రం 25 మంది**
**విద్యార్థుల ఆలనా పాలన చూడవలసిన వార్డెన్ సైతం ఉండని వైనం**
**రికార్డులు లేవని తప్పించుకునే ప్రయత్నం చేసిన అధికారి**
**తనిఖీల్లో విస్తు పోయే నిజాలు**
**బాలికల హాస్టల్ లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు**
**వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పి ఎం జగదీష్ చందర్**








**తుంగతుర్తి, ఏప్రిల్ 15,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సి బాలికల హాస్టల్లో మంగళవారం ఏసీబీ అధికారుల దాడులు కలకలం రేపాయి. ఈ మేరకు ఉదయం 6 గంటలకు ఏసీబీ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు హాస్టల్ కు వెళ్లగా తాళం వేసి ఉంది. తాళం తీసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగాయి. అధికారులు మీడియాను సైతం లోపలికి అనుమతించలేదు. లోపట ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. చివరికి సాయంత్రం 5 గంటలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసీబీ డి.ఎస్.పి జగదీష్ చందర్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తమకు సమాచారం అందిందని అన్నారు. ఈ మేరకు బుధవారం 6 గంటలకు తుంగతుర్తి లోని ఎస్సీ బాలికల హాస్టల్ తనిఖీల్లో భాగంగా వెళ్లగా తాళం వేసి ఉందని తెలిపారు. తనిఖీల్లో తనతో పాటు ఫుడ్ ఇన్స్పెక్టర్,సానిటరీ ఇన్స్పెక్టర్,ఆడిటర్,లీగల్ మెట్రాలజీ తదితర అధికారులతో హాస్టల్లో తనిఖీలు చేశామన్నారు. హాస్టల్ కు బడ్జెట్ ఎంత మంజూర అయింది ఎంత ఖర్చు చేశారు. రికార్డ్స్ తదితర వివరాలు ఆడిటర్ చేయగా ఫుడ్ ఇన్స్పెక్టర్ వంటగది, వంటలు ఇతర సరుకులను తనిఖీ చేశారని తెలిపారు. సానిటరీ ఇన్స్పెక్టర్ బాత్రూములు, పరిసరాలు తనిఖీ చేశారని తెలిపారు. వారు ఇచ్చిన నివేదికలు సైతం విస్తుబోయే విధంగా ఉన్నాయన్నారు. పరిసరాల నిర్వహణ వంటగది వంట సరుకులు నిల్వ ఉండే గదిలో పురుగులు ఉన్నాయని దీనివల్ల ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నాయని, పరిసరాలు సైతం అధ్వానంగా ఉన్నాయన్నారు. 51 మంది విద్యార్థులు అడ్మిషన్ ఉంటే అందులో 25 మంది ఉన్నారని వారు సైతం రాత్రి వేళలో హాస్టల్లో ఉండరని వారితో పాటు సిబ్బంది వార్డెన్ కూడా ఉండకుండా హాస్టల్కు తాళం వేస్తారని తెలిపారు. హాస్టల్లో రికార్డుల గురించి వార్డెన్ అడగగా రికార్డులు లేవని తాను మెయింటెన్ చేయడం లేదని తెలిపారని తెలిపారు. ముఖ్యంగా అడ్మిషన్ రిజిస్టర్ కూడా మెయిన్టైన్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆడిటర్ హాస్టల్ కు సాంక్షన్ అయిన నిధులు ఖర్చు ఎంత వరకు చేశారని నివేదిక ఇచ్చారని వీరి నివేదికలన్నీ తెలంగాణ ఏసీబీ డీజీపీ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ఆ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పిల్లలు రాత్రి వేళలో ఎందుకు ఉండటం లేదని ప్రశ్నించగా తమకు బెడ్లు లేవని పక్కనే స్మశానం ఉందని తెలిపారు. దీంతో హాస్టల్ లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు ఎవరైనా పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళితే అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 తో పాటు ట్విట్టర్ %ఇ% ఏసీబీ. ఫేస్బుక్ ఏసీబీ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తనిఖీల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, ఆడిటర్ ప్రణయ్, లీగల్ మెట్రాలజీ అధికారి చిట్టిబాబు సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, మ్యాట్రిన్ మారుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం కలిసికట్టుగా పోరాటం - ప్రవీణ్ కుమార్

**భవన నిర్మాణ కార్మికుల భారీ ర్యాలీ**
**సంక్షేమ చట్టంలో మార్పులు చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తాం**
**సంక్షేమ చట్టంపై ముట్టడి ఆమోదయోగ్యం కాదు - బీఓసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్**




**చింతలపాలెం, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** సంక్షేమ చట్టంలోని నిబంధనలను రాష్ట్రాల అనుకూలంగా మార్చే ప్రయత్నాలు జరిగితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని భవన నిర్మాణ కార్మిక సంఘం (బీఓసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. చింతలపాలెం మండలంలోని దొండపాడులో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాల్గవ మహాసభలు ఘనంగా నిర్వహించారు. మహాసభల సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం (బీఓసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు సంక్షేమ చట్టంలోని నిబంధనలను రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించిన ప్రవీణ్ కుమార్, నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకేవిధంగా ఉండాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సభ్యత్వం నమోదు, గుర్తింపు కార్డుల పునరుద్ధరణ, ప్రమాద నష్టపరిహారం, 60 సంవత్సరాల వయస్సు దాటిన కార్మికులకు పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వలస కార్మికులు దేశంలోని ఎక్కడైనా ఉపయోగించుకునేలా గుర్తింపు కార్డులు ఉండాలన్నారు. సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21, 22 న హైదరాబాద్ - రంగారెడ్డి జిల్లాల్లో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభంలో కార్మిక సంఘం జెండాను మారుడి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధి సభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్, సారెడ్డి రాఘవరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి చింత్రియాల రవి, జియాలుద్దీన్, కార్మిక సంఘాల నాయకులు జెట్టి ప్రసాద్, బాలశౌరి, షేక్ హుస్సేన్, విద్యా చారి, వెంకటేశ్వర్లు, భాష, పొంగు సైదులు, కర్ల కాంతారావు, రేవూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు సామాజిక సమానత్వం సాధించాలి

## - ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):** స్త్రీలకు అన్ని రంగాలలో సామాజిక సమానత్వం సాధించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు.మంగళవారం ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పూలే అంబేద్కర్ యాదిలో మహిళ హక్కుల పరిరక్షణ యాత్ర హైదరాబాదులో ప్రారంభమై సూర్యాపేట జిల్లా కేంద్రముకు రాత్రి చేరుకుంది.ఈ యాత్రకు ఐద్వా సూర్యాపేట జిల్లా కమిటీ,ఎస్ఎఫ్ఐ,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,కెవిపిఎస్ సంఘాల నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి రైతు బజారులోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు,హత్య లు,అత్యాచారాలు,మానభంగాలు పెరిగాయని ఆరోపించారు.విద్య,వైద్యం,ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు.మహిళలు,విద్యార్థులపై జరుగుతున్న హత్యలు,అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు.సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.ఓటిటీ,వెబ్ సిరీస్ లు,పోర్న్ వెబ్సైట్లను నిషేధించాలని డిమాండ్ చేశారు.ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ దేశంలో గంజాయి,మారక ద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టం చేసి కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో16 రకాల నిత్యవసర వస్తువులను అందించాలన్నారు కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకటచంద్ర అధ్యక్షతన జరిగిన



ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆశలత,భారతి,షబానా, స్వరూప,నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెన జ్యోతి, ఐద్వాజిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, షేక్ ఖాజాబీ, రమాదేవి, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత, సృజన, మంగమ్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షాప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాములు, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్, ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ జిల్లా పల్లి నరసింహారావు, ప్రజానాట్యమడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పథకాలను ప్రజలకు తెలుపాలి

## - బిజెపి మండల కార్యదర్శి గంగాదేవి విజయ్ ముదిరాజ్



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో గావ్ ఛలో-ఘర్ ఛలో కార్యక్రమం భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ చిక్క కృష్ణ బిజెపి మండల కార్యదర్శి గంగాదేవి విజయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెరువులు దేవాలయ గ్రామంలోని వాడలను సందర్శించి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గంగాదేవి విజయ్ మాట్లాడుతూ గ్రామగ్రామాన బిజెపి ప్రభుతం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలిసేలా గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల చోక్కారెడ్డి ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బసవయ్య గావ్ ఛలో-ఘర్ ఛలో మండల కన్వీనర్ నోముల గణేష్, గ్రామ బూత్ అధ్యక్షుడు మక్తాల వెంకటస్వామి మేకల రవీందర్ రెడ్డి గంగాదేవి జంగయ్య మక్తాల లంబోధర్ గంగాదేవి సుభాష్ గంగాదేవి బాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే.. మాధవసేవ

## - అనాధలకు సేవ అభినందనీయం

## - వాహనాలు అతివేగంతో నడపొద్దు

## అమ్మ నాన్న అనాధ ఆశ్రమంను సందర్శించిన సినీ నటుడు బాబు మోహన్



**చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి** : మానవసేవయే మాధవసేవ అని ప్రముఖ సినీ నటుడు మాజీ మంత్రి పి బాబు మోహన్ అన్నారు.మంగళవారం చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాదుల పుణ్యక్షేత్రాన్ని ఆయన సందర్శించారు.అమ్మ నాన్న ఆశ్రమం సందర్శనకు వచ్చిన బాబు మోహన్ కు ఆశ్రమం నిర్వాకుడు గట్టు శంకర్ కు స్వాగతం పలికారు.మొదటగా అమ్మ నాన్న అనాథ ఆశ్రమంలో గల శివాలయంలో మోహన్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న శివాలయం,ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. అనాధలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాటి మనిషి పట్ల ప్రేమ, దయ, జాలి, కరుణ కలిగి ఉంటేనే జీవితానికి అర్థం ఉంటుందన్నారు. మనిషికి మనిషి అండగా ఉడడమే భగవంతుడికి అత్యంత ఇష్టమైన ఆరాధన అని వివరించారు. మనిషిగా పుట్టి బతికి ఉన్నంత కాలం మానవత్వాన్ని ప్రదర్శించడంలోనే దైవత్వం ఇమిడి ఉన్నదన్నారు. 600 మంది అభాగ్యాలకు ఆశ్రయం కల్పించి భోజనాలు ఏర్పాటు చేస్తు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న నిర్వాహకులు గట్టు శంకర్ ను అభినందించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తమ కుమారుడు పెరిట పవన్ బాబు మోహన్ ట్రస్టును ప్రారంభించమని చెప్పారు. భవిష్యత్తులో పవన్ బాబు మోహన్ ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు,వెనుకబడిన వర్గాల ప్రజలకు,నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.రోడ్లపై అతివేగంగా వాహనాలు నడపకూడదని,అతివేగానికి పోయి ప్రాణాల మీదకు ప్రయాణికులకు, యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించాలి: ఎంపీడీవోకి వినతిపత్రం అందజేత

## - ఎంపీడీవో కు వినతి పత్రం అందజేస్తున్న జూకంటి పౌలు



**ఆలేరు, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** రోజురోజుకు పెరుగుతున్న ఎండలతో అవస్థలు పడుతున్న ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుండ్ల గూడెం గ్రామ కమిటీ వ్యవసాయ కార్మికులు సోమవారం ఆలేరు ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ ఎండ తీవ్రత నేపథ్యంలో ఉపాధి పనుల్లో పాల్గొనే కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.ఇప్పటి వరకూ కేవలం జనవరి నెల బిల్లులకే చెల్లింపులు జరిగాయని, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు గ్యాస్ సబ్సిడీ అందడం లేదని, ఆ సబ్సిడీ పునరుద్ధరించాలని, హెచ్.పీ గ్యాస్ బండి గ్రామంలోకి వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు మంజూరు చేయాలని, కొత్త జాబ్ కార్డులు అందజేయాలని, అలాగే పనులకు సకాలంలో మంజూరైన డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గారికి వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, మిట్ట శంకరయ్య, మేకల బాలరాజు, నంగునూరు మల్లేష్, ఈరసరుకు సోములు, రమణమ్మ, పుష్పమ్మ, చెక్కిళ్ల అంజమ్మ, అలివేలు, భీమగాని శోభ, గిరిజ, మరిగడి పాపమ్మ, భూలక్ష్మి, జంగిడి లలిత, మిట్టపల్లి మణెమ్మ, మైరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ పొందిన హెూమ్ గార్డ్ ని సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ప్రతినిధి ):** జిల్లా పోలీస్ శాఖలో ఫింగర్ ప్రింట్ విభాగంలో హెూమ్ గార్డ్ గా పనిచేస్తున్న యం.డి సలీం ని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖ లో హెూమ్ గార్డ్ గా 34 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీరు పోలీస్ శాఖలో అందించిన సేవలు అనుభవాలు చాలా అవసరం ఉంటాయని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, హెూమ్ గార్డ్ ఆర్. ఐ శ్రీనివాస్, హెూమ్ గార్డ్ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : అగ్నిమాపక కేంద్రం అధికారి శివాజీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి )** అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ అగ్నిమాపక కేంద్రం అధికారి శివాజీ అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని మాపక కేంద్రం అధికారి శివాజీ మాట్లాడుతూ.. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరుగుతాయని, ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదలు జరిగిన వెంటనే 101,102 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక కేంద్రం సిబ్బంది నరేష్, అనిల్ కుమార్, ప్రసాద్, నరేష్,భాగ్య నాయక్ పాల్గొన్నారు.



## పోషణ పక్షం సందర్భంగా ఆలేరు అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం

### - అంగన్వాడి సెంటర్ లో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ



**ఆలేరు, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):** అలేరు పట్టణంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రేకల స్వరాజ్యం మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్య వికాసానికి తొలి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరిస్తూ, తల్లి తీసుకోవాల్సిన ఆహార అలవాట్లు, బిడ్డ సంరక్షణ, ముర్రు పాల ప్రాధాన్యత గురించి స్పష్టంగా తెలియజేశారు.తల్లిపాలు ఆర్నెల్ల వరకు మాత్రమే ఇవ్వడం కాకుండా, ఆరునెలల తర్వాత అదనపు ఆహారం ప్రారంభించి, రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. రక్తహీనత నివారణకు తగిన ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత, శుద్ధ తాగునీరు వినియోగంపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పిల్లల పెరుగుదల పర్యవేక్షణలో తీవ్రమైన లోపపోషణ, అతి తీవ్రమైన లోపపోషణ ఉన్న పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవగాహన కార్యక్రమం కల్పించడమే ఈ పోషణ పక్షం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఉమారాణి, పోషణ అభియాన్ డి పి ఏ స్వప్న, జెండర్ స్పెషలిస్ట్ భార్గవి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు విలువ చేసే ఫర్నిచర్ అందజేసిన వాసవి క్లబ్ సభ్యులు



**భువనగిరి,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుల,గుడ్ విల్ విజిట్ సందర్భంగా వి ఎన్ ఎరుకుల రామకృష్ణ అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులచే అనంతరం గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ నందు లక్ష రూ, విలువ చేసే 50 కుర్చీలు,5 బీరువాలు స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న కి అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని లక్షల రూపాయలు విలువ చేసే సామాగ్రి, అందజేయడం తో వాసవి క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాద ములు తెలిపారు. అనంతరం అయ్యప్ప ఆలయ ముఖ ద్వారం వద్ద వెల్కం బోర్డును ప్రారంభించడం జరిగింది.మరియు అయ్యప్ప దేవాలయంలో పేదవారికి వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బెజ్జాల మహేష్,ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, జోన్,చైర్మన్ ఆకుల రమేష్, రీజనల్ చైర్మన్ తాటిపల్లి రవీందర్,రీజన్ సెక్రెటరీ గార్లపాటి నాగరాజు,రీసన్ ఎక్స్టెన్షన్ చైర్మన్ చిన్న సాయి, ప్రోగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్,మరియు పూర్వ వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల ఋషికేష్ పసునూరి మనోహర్,తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పథకం పట్ల పేద ప్రజలందరూ

# సంతోషం వ్యక్తం

**-అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సన్న బియ్యంతో భోజనం, పప్పు, బాలామృతం, గుడ్డు, పాలతో పౌష్టికాహారాన్ని అందజేత**

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో జాతీయ ఆహార భద్రత చట్టం -2013 అమలు తీరును వివిధ సంస్థలలో పరిశీలన**





**నల్గొండ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, కౌమార బాలికలకు పౌష్టికాహార పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాలో ఆహార భద్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ కు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం జిల్లాలోని కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో జాతీయ ఆహార భద్రత చట్టం -2013 అమలు తీరును వివిధ సంస్థలలో పరిశీలించిన అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్ ను నల్గొండ లోని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో జరిగిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పట్ల పేద ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, దీనివల్ల వారికి పూర్తిగా ఆహార భద్రత అందుతున్నదని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సన్న బియ్యంతో భోజనం, పప్పు, బాలామృతం, గుడ్డు, పాలతో పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, అంతేకాక తృణధాన్యాలతో లడ్డూలను ప్రత్యేకంగా తయారు చేయించి గర్భిణీ స్త్రీలు, కౌమార బాలికలు రక్తహీనతతో బాధపడకుండా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దీంతోపాటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యాన్ని వినియోగిస్తున్నామని, అంతేకాక రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సైతం సన్నబియ్యంతో వారికి భోజనాన్ని అందిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారమే భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీంతో పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నల్గొండ జిల్లా లో ముఖ్యంగా దేవరకొండ ప్రాంతంలో మాత శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల వాటిని తగ్గించేందుకుగాను ప్రత్యేక దృష్టిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకుగాను అక్కడి ప్రజలు మూఢనమ్మకాలను విడనాడి క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవడం, పరీక్షలు చేయించుకోవడం, డాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఆరోగ్యంగా ఉండే పిల్లలు పుట్టేందుకు చర్యలు తీసుకోవడం, బిడ్డ పుట్టిన తర్వాత ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా తీసుకున్న చర్యల వల్ల శిశు మరణాల శాతాన్ని తగ్గించామని, మాతృమరణాలు లేకుండా చేశామని చెప్పారు. అలాగే దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో వంద పడకలు ఉన్నప్పటికీ, ప్రతి రోజు 180 మంది వరకు ఓపి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని 200 పడకల స్థాయి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా ఇటీవలే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఉద్దేశించి పోషణ పక్షోత్సవాలలో భాగంగా పౌష్టికాహారం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు .జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల టీబి కేసులను తగ్గించడంలో పురోగతి ఉందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పాఠశాల, వసతి గృహాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీల ప్రకారం మెనూలోని అంశాలకు తగ్గట్టుగానే భోజనం పెడుతున్నామని, పెంచిన డైట్ చార్జీల వల్ల భోజనం నాణ్యత పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆహార కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మాట్లాడుతూ చౌక ధర దుకాణాలలో ఫిర్యాదులను తెలియజేసేందుకు ఫిర్యాదుల పెట్టను ఏర్పాటు చేయాలని, అలాగే నోడల్ అధికారుల నంబర్లను చౌక ధర దుకాణాలలో ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలలో పెద్ద సైజు పాల ప్యాకెట్లు ఇస్తున్నారని, దీనివల్ల ఒకరి కోసం పాల ప్యాకెట్లు ఓపెన్ చేయటం వల్ల వృధా అవుతున్నాయని, అలా కాకుండా చిన్న పాల ప్యాకెట్లు సరఫరా చేసే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని, ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి విష్ణు, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## సామాజిక అభివృద్ధి సాధించాలి...

### - సిడి రవికుమార్,మువ్వా అరుణ్ కుమార్



**హాలియా,ఏప్రిల్15(ప్రజా జ్యోతి) :** కమ్మ సామాజిక వర్గం సామాజిక అభివృద్ధి సాధించి సంకటితంగా పనిచేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ సిడి రవికుమార్,కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మువ్వా అరుణ్ కుమార్ అన్నారు.మంగళవారం హాలియా లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో కమ్మ సంఘం హాలియా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొని మాట్లాడుతూ మనవారు కష్టపడే తత్వం కలిగి భూమిని నమ్ముకొని విన్నత్వ పంటలు సాగు చేయటంతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పేర్కొన్నారు.సంఘంలోని పేదవారిని ఆదుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని ఒకరికొకరు పరస్పరం చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు. అనంతరం అనుముల నూతన మండల అధ్యక్షుడిగా రావిళ్ళ చెన్నయ్య,,కార్యదర్శి లక్ష్మీనారాయణ,కోశాధికారిగా నారాయణరావు,పట్టణ అధ్యక్షులుగా కోటా శ్రీనివాసరావు, కార్యదర్శిగా కోటపాటి మధుబాబు, మరియు ఇతర కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి పేలపూడి బాలకృష్ణ సభాధ్యక్షుడి గా వ్యవహరించగా కార్యక్రమంలో చేకూరి హనుమంతరావు,బండార్ ప్రసాద్, కోడే సతీష్ కుమార్,గోడపర్తి జానకిరామయ్య,పేలపోలు తిరుపతమ్మ,వెంకటరమణ చౌదరి, సాధినేని శ్రీనివాసరావు,చెరుకూరు సుబ్రహ్మణ్యం,మద్దుకూరి రాంబాబు,మేడేపల్లి మోహన్ రావు, ఉన్నంచిన వీరయ్య,రామకృష్ణ, రామ అవతారం, సూర్యనారాయణ,కూకట్ల రాము, ముసలయ్య,కిరణ్ కుమార్, రాజేంద్రప్రసాద్,శ్రీధర్, డోమ్ నిక్, అనంతయ్య,వీర్రాజు, వెంకట్రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పోలీసు అధికారుల ద్వారా ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం

**- యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గ్రామ పోలీసు అధికారులు ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కలుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. మాడుగుల పల్లి మండల పరిధిలోని ఆగ మోత్కూర్ గ్రామానికి సందర్శించి మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓ కి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. పోలీస్ శాఖలో ఆధ్వర్యం లో నిర్వహించిన జాబ్ మేళాలో గ్రామంలో ముగ్గురికి ఉపాధి అవకాశం కలిగిన ందుకు అభినందనలు తెలిపారు. ఇలాగే యువత గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, రూరల సిఐ పి.యం.డి ప్రసాద్, ఎస్ఐ కృష్ణయ్య, వీపీఓ సైది రెడ్డి,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చిన్నారులు, సిబ్బంది సమక్షంలో బర్త్ డే వేడుకలు జరుపుకున్న సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

**- విద్యార్థులకు బెడ్ షీట్లు పంపిణీ**




**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):** పాఠశాలకు వసతి గృహాలకు ఏదైనా అవసరం ఉంటే తనవంతు సహకారం అందిస్తానని అన్నారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్. తన పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక పాఠశాలలో, పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలలో చాక్లెట్లు స్వీట్లు పంపిణీ చేశారు. వసతి గృహంలో విద్యార్థినులకు బెడ్ షీట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సబ్ కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పేద విద్యార్థుల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని సబ్ కలెక్టర్ అన్నారు. విద్య కోసం అవసరమైన సహాయ సహకారాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.హరిబాబు, మండల విద్యాధికారి ఎల్ బాలు నాయక్, ఆర్ ఐ బి. సత్యనారాయణ, పధానోపాధ్యాయుడు మధు, వార్డెన్ సావిత్రి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఆఫీస్ లో సిబ్బంది మధ్య :- సబ్ కలెక్టర్ పుట్టినరోజు సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ సిబ్బంది సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు తహసిల్దార్లు,డీటీలు మాట్లాడుతూ సిబ్బందిని సమన్వయం చేస్తూ సబ్ డివిజన్ పరిధిలో అద్భుతమైన పరిపాలన






చేస్తూ అందరి ఆధారా భిమానాలు చూర గొంటున్న సబ్ కలెక్టర్ ముందు ముందు మరిన్ని హెూదాలలో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ శ్రీనివాస శర్మ, తహసిల్దార్లు కే హరిబాబు, జవహర్ లాల్, సురేష్, కార్యాలయ సిబ్బంది వివిధ మండలాల రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిధాన్ పల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామన్నపేట ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** రామన్నపేట మండలంలోని నిధానపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు వర్కాల సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను వారు స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వాటి ఆవశ్యకతను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారపాక ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు వర్కాల రవీందర్, కుల పెద్దలు నారపాక రమేష్, నారపాక వెంకటయ్య, వర్కాల చంద్రయ్య, వర్కాల స్వామి, వర్కాల సంజీవ, నారపాక మల్లయ్య, నారపాక అశోక్, వర్కాల బిక్షమయ్య, వర్కాల శ్రీను, రాపోలు రమేష్, ఈసం గాలయ్య, ఎంఆర్పిఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వర్కాల శ్రీను, బలగం ఫేమ్ నకిరేకంటి రమేష్, నారపాక రవి కిరణ్, మాజీ అధ్యక్షులు నారపాక హరికృష్ణ, బొసికె ఆంజనేయులు, వర్కాల గణేష్, నారపాక సాయిబాబు, వర్కాల భరత్, వర్కాల సంతోష్, వర్కాల వినయ్, వర్కాల సందీప్, వర్కాల గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గరిడేపల్లి,ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని రాయిని గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కీతవారిగూడెం గ్రామంలో పిఎ సిఎస్ చైర్మన్ జట్టుకొండ సత్య నారాయణ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ బండ కవిత తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్య మైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు క్వింటాకి 500 బోనస్ పొందవచ్చన్నారు.ప్రభుత్వం రైతుల డబ్బులు వారం రోజుల లోపు వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ,ఏఈఒ రియాజ్,ఏపీవో సురేష్,సీఈఓ కనకయ్య దొంగరి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ బాల్బూరి సందీప్, మండల కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు యాదవ్,గుండు రామాంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం శ్రీ వరవర రంగనాయక స్వామి వారి ఘనంగా కళ్యాణ మహెూత్సవాలు

**- దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మా రెడ్డి**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రంగనాయక స్వామి కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవం నిర్వహిస్తూ ఎటువంటి కలహాలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంటామని స్వామివారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. దేవాలయం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు, ట్రాక్టర్ రివర్స్ టర్నింగ్ పోటీలు, మరియు రెండు రోజులు రికార్డింగ్ డాన్సులు ఏర్పాటు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ పోటీలలో విజేతలుకు దేవాలయ చైర్మన్ కమిటీ సభ్యులు వారి చేతుల మీదుగా విజేతలకు నగదు రూపంలో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా దేవాలయ చైర్మన్ కమిటీ సభ్యుల తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇర్ల సీతా రామ రెడ్డి, సింగిరెడ్డి సుమన్ రెడ్డి, ఇర్ల నారపు రెడ్డి,కామిశెట్టి నరసింహారావు, కతం శ్రీనివాసరెడ్డి, ఓరుగంటి సత్యనారాయణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

- ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి
- విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- అసాంఘిక కార్యకలాపాలు,బహిరంగంగా మద్యం సేవించడంపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పిర్యాదులను అంతర్జాలంలో నమోదు చేయాలి,రశీదు ఇచ్చి సత్వరం స్పందించాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు.పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి ఫిర్యాదుల నిర్వహణను తనిఖీ చేసినారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ నందు నమోదు చేయాలి,ఫిర్యాదుదారలతో గౌరవంగా,మర్యాదగా నడుచుకుంటూ వారికి పోలీసు సేవలపట్ల నమ్మకం కలిగేలా త్వరితగతిన ప్రాథమిక దర్యాప్తు పూర్తిచేసి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇతర సామాగ్రి పరిశీలించారు.సీసీ కెమెరా కంట్రోల్ సెంటర్ ను పరిశీలించారు,పట్టణంలో సి సి కెమెరాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలి,సి సి కెమెరాల యొక్క ఉపయోగం ప్రజలకు వివరించాలని తెలిపినారు.రౌడీ షీటర్స్ పై, ల్యాండ్ గ్రాబర్స్ పై నిఘా ఉంచాలి ఇలాంటి వారి నుండి ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు పిర్యాదులు వస్తే వ్యక్తులు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు,అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలని తెలిపినారు. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ప్రజల రద్దీ వాహనాల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ అత్యంత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.వాహనాలు నడుపుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేసే విధంగా పెద్ద శబ్దాలతో వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని వాహనాలు సైతం సీజ్ చేయాలని తెలిపినారు,పట్టణంలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పల్పడేవారిపై, బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలి అన్నారు.రాత్రిళ్ళు పెట్రోలింగ్ నిర్వహిస్తూ కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గమనించాలని అన్నారు.జాతీయరహదారి వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే ఎన్ఫోర్స్మెంట్ కేసులు చేయాలని ఆదేశించారు.పోలీసు సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియపరచాలి, అందరూ కలిసి పని చేయాలని అన్నారు.ఎస్పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్సై లు ఆంజనేయులు,సైదులు,ప్రవీణ్,ఏడుకొండలు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వాగులో పడి వ్యక్తి మృతి



**గరిడేపల్లి,ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి) :**వాగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని సర్వారం గ్రామ వేములూరి వాగులో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ వై.లక్ష్మీ నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన భీమిశెట్టి నాగయ్య (55) గత కొంతకాలంగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడని,ఉదయం తన పొలం వద్దకు వెళ్లి పొలం చూసుకొని,అనంతరం ప్రక్కనే ఉన్న వేములూరి వాగులో స్ధానం చేయటానికి వెళ్లి నీటిలోకి దిగిన సమయంలో ఫిట్స్ రాగ నీటిలో పడి చనిపోయాడు.మృతిని కుమారుడు నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ లక్ష్మీనరసయ్య తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు గలరు.

# సహజీవనం చేసి మోసం చేశాడని మనస్తాపంతో యువతి బలాన్మరణం...

**-యువతి కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో**

**-బాలికను మోసం చేసిన యువకుడు, కుటుంబ సభ్యులు పరార్..**

**-యువతి మృతదేహాన్ని యువకుడు ఇంటి ముందు ఉంచి కుటుంబ సభ్యులు రోడ్డు పై బైఠాయింపు**

**-బాధిత కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేస్తాం -మిర్యాలగూడ డీఎస్పీ, హాలియ సీఐ , నిడమానూరు ఎస్ఐ లు**





**నిడమనూరు,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి యువతిని యువకుడు మోసం చేయడంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిడమనూరు మండలం బొక్కమంతుల గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం గత కొద్ది రోజులుగా ధర్మారపు మల్లేశ్వరి (27)లకు కుక్కల జానారెడ్డి (35)లు ప్రేమించుకుంటున్నారు .ఈ విషయం అబ్బాయి కుటుంబానికి తెలియడంతో యువకుడికి కుటుంబ సభ్యులు మరో వివాహం చేశారు. ఈ విషయం తెలిసుకున్న మల్లేశ్వరి జానారెడ్డి ప్రశ్నించగా తల్లిదండ్రులు చనిపోతామని బెదిరించడంతో తప్పక వివాహం చేసుకున్నాను అని చెప్పడంతొ ప్రేమించిన మల్లేశ్వరి ఆత్మహత్యకు పాల్పడి.. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం చనిపోయింది.మల్లేశ్వరి చనిపోయిన విషయం తెలియడంతో జానారెడ్డి,కుటుంబ సభ్యులు కలిసి ఇంటిని వదిలి తప్పించుకున్నారు.విషయం తెలుసుకొని యువతి మృతదేహాన్ని కుక్కల జాన్ రెడ్డి ఇంటి ముందు ఉంచి మృతురాలి బంధువులు, స్నేహితులు ,తల్లిదండ్రులు ఇంటి ముందు బైఠాయించారు.విషయం తెలుసుకొని పోలీసులు అక్కడికి చేరుకుని.... ఈ సమయంలో ఇలా చేయడం సరికాదని పోలీసులు నచ్చ చెప్పినా కాని వారు పట్టించుకోకపోవడంతో పాటు మృతదేహాన్ని కుక్కల జానారెడ్డి నివాసంలో ఉంచి బంధువులు గ్రామపెద్దలు భారీ ఎత్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి కోదాడ -జడ్చర్ల ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు.మృతురాలి బంధువులు రాస్తారోకో చేయడంతో సుమారు రెండున్నర గంటల పాటు వాహనాలు నిలిచిపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు పేర్కొన్నారు.సంఘటన స్థలానికి హాలియ సీఐ జనార్ధన్ గౌడ్,నిడమనూరు ఎస్ఐ సురేష్ లు చేరుకుని మల్లేశ్వరి బంధువులకు నచ్చే చెప్పేవిధంగా ప్రయత్నం చేస్తున్నారు.

**-హైవేపై టెంట్.. భారీగా ట్రాఫిక్ జామ్..**

బొక్కమంతల పహాడ్ గ్రామంలో మంగళవారం ఉదయం నుంచే రోడ్డుపై టెంట్ వేసి మృతదేహంతో గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. దీంతో జడ్చర్ల-కోదాడ హైవేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. నిడమానూరు ఎస్ఐ సురేష్, ఏఎస్ఐ జోజీ ఆధ్వర్యంలో బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా బాధితులు వినలేదు. అయితే సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో జానారెడ్డి లొంగిపోయాడు. దీంతో నిందితుడిని అక్కడి నుంచి నల్లగొండ ఎస్పీ ఆఫీస్ కు తీసుకొస్తున్నారని మల్లేశ్వరి బంధువులకు సమాచారం చేరవేశారు.

**-ఇదిలా ఉండగా..**

మల్లేశ్వరి బంధువులు ,స్నేహితులు, తల్లిదండ్రులు కలిసి ఆమె మృతదేహాన్ని కుక్కల జానారెడ్డి నివాసంలో ఉంచి మంగళవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు రోడ్డు కోదాడ -జడ్చర్ల ప్రధాన రహదారిపై టెంట్ వేసుకొని రాస్తారోకో నిర్వహించారు.ఈ విషయం , మిర్యాలగూడ డిఎస్పీ సంఘటన స్థలానికి చేరుకుని మల్లేశ్వరి కుటుంబ సభ్యులు,బంధువులతో మాట్లాడి సర్ది చెప్పి యువతి కుటుంబానికి తగిన న్యాయం చేస్తామన్నారు.అదేవిధంగా మృతురాలీ కుటుంబ సభ్యులు ఎలాంటి ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకుంటాం... మల్లేశ్వరి బంధువులు జానారెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామానికి చెందిన కొందరి వ్యక్తులపై అభియోగం మోపారు.అదేవిధంగా మల్లేశ్వరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చూస్తామని డిఎస్పీ హామీ ఇచ్చారు.

# బహుజనులందరి దేవుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్**

**సల్క నూర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**భారీ ర్యాలీ,అన్నదానం ఏర్పాటు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):** లౌకిక భారతదేశం లో ఒక్కో మతానికి ఒక్కో దేవుడు వున్నాడు కానీ బహుజనులందరికి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కరే దేవుడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గం లోని వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో దళిత నాయకులు అంకెపాక నరేష్, బచ్చలకూరి శోభన్ బాబు, అంకెపాక రవికుమార్, నాగరాజు ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ముందుగా ప్రధాన రహదారి నుండి సల్కునూరు వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కడు పేదరికంలో పుట్టి, అగ్రవర్ణాల ఆధిపత్యం ఉన్నప్పటికీ, పట్టుదలతో చదివి అణగారిన వర్గాల కోసం ప్రపంచంలోనే గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కర్ ది అని అన్నారు.బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక చట్టాలను రూపొందించారన్నారు. ఆయన అందించిన సంక్షేమ ఫలాల వలన నేడు బహుజనులు కొంత మేరకైనా హక్కులను అనుభవిస్తున్నారన్నారు. జనాభా లో అత్యధికంగా ఉన్న బహుజనులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవటం వలన పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు దక్కడం లేదన్నారు. బహుజనులలో ఐక్యమత్యం లేకపోవడం వలన కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అగ్రకులాల చేతిలో బందీ అయిందన్నారు. బహుజనుల రాజ్యం కోసం పార్టీల కతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సంఘటి తంగా పోరాడే సమయం ఆసన్న మైందన్నారు.రాజ్యాధికారం కోసం మరోసారి బహుజనులు ఉద్యమించా లన్నారు. చట్టసభల్లో బహుజనుల ప్రాతినిధ్యం పెరిగిన నాడే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగుతుంద న్నారు. విగ్రహ దాత తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ దేవుడు అడిగితే వరాలిస్తాడని కానీ అడగకుం డానే బడుగు బలహీన వర్గాల కోసం వరాలిచ్చిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నాడు. ఆయన చూపిన మార్గాన్ని, స్ఫూర్తిని బహుజన యువత కొనసాగిం చాలని కోరారు. వాడవాడలో అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్టించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, నాయిని భాస్కర్, అంజి గౌడ్, వీటి, రాంబాబు, శ్రీనివాస్, చిర్రా క్రాంతి, ఉపేందర్,గంగాధర్, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



